

## కొల్లూర్ డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో ఘనంగా ఇఫ్తార్ విందు

- కొల్లూరి భారత్ ఆధ్వర్యంలో సామరస్యానికి నిదర్శనం – ప్రజలకు అండగా ఉంటామని హామీ
- ప్రజల సంక్షేమంపై దృష్టి: కొల్లూరి భారత్

5

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి


People's Voice వార్తపత్రిక

గురువారం
19-03-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 89

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 11









# తెల్లాపూర్‌లో వరద కాలువ కబ్జా!

- మేళ్ల చెరువు పైభాగంలో అక్రమ నిర్మాణాలు..?
- రాత్రివేళల్లో యంత్రాలతో పనులు – కాలువ మాయంచేసే యత్నం
- ప్రభావశీల వ్యాపారి ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు
- ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

2

కబ్జాదారులకు అవకాశం లభిస్తే ఎలాంటి కాలువులు, చెరువులు వదలిపెట్టకుండా కబ్జా చేయడం పరిపాటే..ఇందుకు అధికారుల సలహాలు, సూచనలు, అండదండలు తీసుకుంటూ వారికి కావాల్సిన నజరానాలు సమర్పించి యథేచ్ఛగా తమ సొంతం చేసుకుంటున్నారు.. అనుకున్నదే తడవుగా రాత్రివేళల్లో యంత్రాలతో పనులు చేపట్టి కాలువలు, చెరువుల రూపురేఖలను మార్చివేస్తున్నారు.. ఇదే తరహాలో తెల్లాపూర్‌లో ఓ కాలువ కబ్జా కోరల్లో చిక్కుకుంది.

రామచంద్రపురం, ( సిరి న్యూస్)



# కొంగొత్త ఆశలతో నవ వసంతంలోకి

- షడ్రుచుల శోభతో పరాభవ నామ ఉగాది పండుగకు స్వాగతం
- నేటి నుండి పరాభవ నామ సంవత్సరానికి శుభారంభం
- ఉగాది సందడి.. కిటకిటలాడిన మార్కెట్లు
- ఉగాది సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు
- పండితుల చేత ఆలయాల్లో పంచాంగ శ్రవణం ఘనంగా
- తీపి చేదు కలిసించే జీవితం కష్టం.. సుఖం తెలిసింది జీవితం
- ఆ జీవితంలో ఆనందోత్సవాలు పూజించేందుకు వస్తుంది ఉగాది పండుగ

6

తెలుగువారి తొలి పండుగ ఉగాది మామిడి పూతల వాసనలు కోకిలాల సుమధుర గానాలతో స్వాగతం పలుకుతూ వచ్చేది మన తెలుగు సంవత్సరాది ఉగాది. ఆంగ్ల సంవత్సరానికి ఆకులు రాలితే ఉగాదికి పచ్చదనముతో విరబూసిన పూలతో పకృతి అందంగా ముస్తాబైన పండుగ శోభ తెస్తుంది. ఈరోజు ఏ పని ప్రారంభించిన ఏడాదంతా మంచి ఫలితాలు వస్తాయని తెలుగు నాట నమ్మకం అందుకే ఈవేళ కొత్త బట్టలు వేసుకొని ఇంటిల్లిపాది షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తింటారు. మనము ఈ పరాభవ నామ సంవత్సరానికి విజయకాంక్షతో స్వాగతం పలుకుదాం మరి .

- గుమ్మడిదల, సిరి న్యూస్

## మెదక్‌-చెల్మర్తి రెండు వరుసల రహదారిగా విస్తరించాలి

- ఘనపూర్ ఆనకట్టకు 0.3 టీఎంసీలను విడుదల చేయాలి
- రైతుల పంటలు కాపాడాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

5








## అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

- వెంచర్ కి మట్టి తరలింపు అనే శీర్షికకు స్పందన
- చలాన్లు విధించిన రెవెన్యూ అధికారులు

2

నర్సాపూర్ మార్చి 18 (సిరి న్యూస్) తుల్జారాంపేట్ గ్రామ పరిధిలో "వెంచర్ కి మట్టి తరలింపు" బుధవారం ప్రచురితమైన అనే శీర్షిక కు రెవెన్యూ అధికారులు స్పందించి అదే రోజు జి పి ఓ లు సంధ్యారాణి, దుర్గేష్ మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు ఒక జెసిబి పట్టుకొని వాహనాలకు చలాన్లు విధించారు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే విధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్కడైనా మట్టి తవ్వకాలు జరుగుతే తమకు సమాచారం ఇవ్వాలని వారి పైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో తెలిపారు.




# తెల్లాపూర్‌లో వరద కాలువ కబ్జా!

## మేళ్ల చెరువు పైభాగంలో అక్రమ నిర్మాణాలు?

- రాత్రివేళల్లో యంత్రాలతో పనులు – కాలువ మాయంచేసే యత్నం
- ప్రభావశీల వ్యాపారి ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు
- ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

**రామచంద్రపురం, మార్చి 18 ( సిరి న్యూస్ ):** కబ్జాదారులకు అవకాశం లభిస్తే ఎలాంటి కాలువులు, చెరువులు వదలిపెట్టకుండా కబ్జా చేయడం పరిపాటే.. ఇందుకు అధికారుల సలహాలు, సూచనలు, అండదండలు తీసుకుంటూ వారికి కావాల్సిన నజరానాలు సమర్పించి యథేచ్ఛగా తమ సొంతం చేసుకుంటున్నారు... అనుకున్నదే తడవుగా రాత్రివేళల్లో యంత్రాలతో పనులు చేపట్టి కాలువలు, చెరువుల రూపురేఖలను మార్చివేస్తున్నారు..ఇదే తరహాలో తెల్లాపూర్‌లో ఓ కాలువ కబ్జా కోరల్లో చిక్కుకుంది. పటాన్చెరు సర్కిల్, తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని మేళ్ల చెరువు పైభాగంలో ఉన్న వరద కాలువపై అక్రమ కబ్జా ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. కొల్లూరు శివారు నుంచి తెల్లాపూర్ శివారులోని సర్వే నంబర్లు 478, 202 మధ్య ప్రవహించే ఈ కీలక వరద కాలువను కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, అధికారిక మ్యాపుల్లో స్పష్టంగా ఉన్న ఈ సహజ వరద కాలువను పట్టించుకోకుండా రాత్రివేళల్లో యంత్రాలతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. చీకటి సమయంలో సెట్‌బ్యాక్ నిర్మాణాలు చేపడుతూ కాలువ ప్రవాహాన్ని మాయం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఒక ప్రభావశీల వ్యాపారి ప్రమేయం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కాలువను తన ఆధీనంలోకి తీసుకుని నిర్మాణాలు కొనసాగిస్తున్నాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కాలువ చెరువు శిఖరం వరకు క్రమంగా కబ్జా అవుతుండటంతో భవిష్యత్తులో వరద ముప్పు పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాలువల పై ఇలాంటి ఆక్రమణలు కొనసాగితే వర్షాకాలంలో నీటి సహజ ప్రవాహానికి ఆటంకం ఏర్పడి పరిసర ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి స్థల పరిశీలన చేపట్టి వరద కాలువను రక్షించడంతో పాటు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.









# స్మార్ట్ ఫోన్ కలయికే.. డిజిటల్ ఉగాది

- షడ్రుచుల ఉగాది... టెక్నాలజీ ఆరు కొత్త పుంతలు
- పచ్చడి రుచుల్లో జీవితం... టెక్నాలజీ లో కొత్త అనుభవాలు
- తీపి నుంచి చేదు వరకు... డిజిటల్ ప్రపంచ మార్పులు



**మెదక్ ప్రతినిధి, మార్చి18 (సిరి న్యూస్):** ఉగాది అంటే షడ్రుచుల పచ్చడితో జీవితం చెప్పే పండుగ. తీపి, చేదు, పులుపు, కారం, వగరు, ఉప్పు రుచులు ఎలా మన అనుభవాలను ప్రతిబింబిస్తాయో, అదే విధంగా ఆధునిక కాలంలో టెక్నాలజీ కూడా మన జీవితానికి కొత్త రుచులను జోడిస్తోంది. ఒకప్పుడు పంచాంగ శ్రవణం నుంచి వంటల వరకూ సంప్రదాయాల్లో నిండిన ఉగాది, ఇప్పుడు డిజి టల్ స్పర్శతో కొత్తవంతలు తొక్కుతోంది సోషల్ మీడియా శుభాకాంక్షల తీపి నుంచి ఫేక్ న్యూస్ లేదు వరకూ, యూట్యూబ్ అవకాశాల పులుపు, కారం వరకూ టెక్నాలజీ షడ్రుచుల్లా అనుభ వాలను అందిస్తోంది. వర్చువల్ అనుబంధాల వగరు, స్మార్ట్ జీవన ఉప్పు కలిసి ఈ కొత్త ఉగాది రూపాన్ని తీర్చిదిద్దుతున్నాయి.

### తీపి.. ఒక క్లిక్ తో వందల మందికి చేరువ

ఉగాది పచ్చడిలో తీపి రుచి ఆనందాన్ని సూచిస్తుంది. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ ల ద్వారా శుభాకాంక్షలు వెల్లువలా వస్తున్నాయి. ఒక క్లిక్ తో వందల మందికి శుభాకాంక్షలు చేరుతున్నాయి. దూరంగా ఉన్న స్నేహితులు, బంధువులు ఈ వేదికల ద్వారా దగ్గరగా అనిపిస్తున్నారు. పండుగ రోజున మొబైల్ నోటిఫికేషన్లు ఆనందాన్ని రెట్టింపు చేస్తున్నాయి.

### చేదు రుచి.. ఫేక్ న్యూస్

పచ్చడిలో చేదు రుచి జీవితంలోని కఠిన సత్యాలను గుర్తు చేస్తుంది. టెక్నాలజీలో కూడా అలాంటి చేదు అనుభవాలు ఉన్నాయి. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, ఫేక్ న్యూస్ వేగంగా వ్యాపిస్తోంది. టెక్నాలజీని సరైన విధంగా వినియోగించకపోతే ఇలాంటి సమస్యలు తలెత్తుతాయి.

### పులుపు.. కొత్త అవకాశాల దారి

పులుపు రుచి కొత్త అనుభూతిని ఇస్తుంది. టెక్నాలజీ కూడా కొత్త అవకాశాలను తెరుస్తోంది. యూట్యూబ్, డిజిటల్ ప్లాట్ ఫారమ్ ల ద్వారా వంటలు, సంప్రదాయాలు కొత్త తరానికి చేరుతున్నాయి. చిన్న వ్యాపారులు ఆన్ లైన్ ద్వారా తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, డిజిటల్ మార్కెటింగ్ పెరుగుతోంది.కొత్త ఆలోచనలకు ఇది దారి తీస్తోంది.



### కారం.. వేగం, ఒత్తిడికి ప్రతీక

కారం రుచి ఉత్సాహంతో పాటు వేడి అనుభూతిని ఇస్తుంది. డిజిటల్ ప్రపంచంలో ఈ కారం రుచి వేగాన్ని సూచిస్తుంది. ప్రతి విషయం వెంటనే కావాలనే అలవాటు పెరుగుతోంది. శుభాకాంక్షలు కూడా వెంటనే పంపాల్సిన పరిస్థితి. పనులు, సమాచార ప్రవాహం వేగంగా మారడంతో ఒత్తిడి కూడా పెరుగుతోంది. పండుగ రోజున కూడా ఫోన్ల నుంచి దూరంగా ఉండలేని పరిస్థితి ఏర్పడింది. ఇది జీవన శైలిలో మార్పునకు సంకేతం.

### వగరు... వర్చువల్ అనుబంధం

వగరు రుచి ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది. టెక్నాలజీలో వర్చువల్ సంబంధాలు కూడా అలాంటివే. వీడియో కాల్స్ ఆన్ లైన్ మీటింగ్స్ ద్వారా పండుగలు. జరుపుకుంటున్నారు. ఒకే చోట లేకపోయినా కలిసి ఉన్న భావన కలుగుతోంది. అయితే ఈ అనుబంధాల్లో కొంత ఖాళీ బావన కూడా ఉంటుంది. ప్రత్యక్షంగా కలిసే ఆనందం కొంత మేర తగ్గిపోతుంది. అయినప్పటికీ టెక్నాలజీ సంబంధాలను కొనసాగించే వేదికగా మారింది.

### ఉప్పదనం.. సమతుల్యం, స్మార్ట్ జీవనం

ఉప్పు రుచి అన్ని రుచులను సమతుల్యం చేస్తుంది. టెక్నాలజీ కూడా సరిగ్గా ఉపయోగిస్తే జీవనాన్ని సమతుల్యం చేస్తుంది. ఆన్లైన్ షాపిం గ్, డిజిటల్ చెల్లింపులు సౌకర్యాన్ని పెంచుతున్నా యి. పండుగ ఏర్పాట్లు సులభమవుతున్నాయి. సమయాన్ని ఆదా చేసుకుని కుటుంబంతో గడిపే అవకాశం లభిస్తోంది.



టెక్నాలజీని స్మార్ట్ గా ఉపయోగిస్తే ఉగాది మరింత ఆనందంగా మారుతుంది. సంప్రదాయం, ఆధునికత కలిసినప్పుడే అసలు పండుగ సార్థకమవుతుంది.



# హాస్టల్ విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించిన నిందితులకు మూడేళ్ళ జైలు శిక్ష !

- నిందితులకు చెరో లక్ష రూపాయల చొప్పున రూ.2 లక్షల జరిమానా
- జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు

**తూప్రాన్, మార్చి 18 (సిరిన్యూస్):** తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో హాస్టల్ విద్యార్థినీలపై అసభ్యంగా ప్రవర్తిం చిన ఇద్దరు నిందితులకు మూడేళ్ళపాటు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే...ఆగస్టు 2018న తూప్రాన్ హాస్టల్లో చదువుతున్న విద్యార్థినుల పట్ల వాచ్‌మెన్ స్వామి, అటెండర్ రాజు అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా, శారీరక వేధింపులకు గురి చేయడం, బట్టలు మార్చుకుం టుంటే రహస్యంగా గమనించడం లాంటి ఘటనలపై వారిపై ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై అప్పటి తూప్రాన్ ఎస్ఐ నాగార్జున గౌడ్ కేసు నమోదు చేశారు. అప్పటి ఐఓలు డీఎస్పీ తూప్రాన్ రాంగోపాల్ రావు, కిరణ్ కుమార్‌లు పూర్తి సాక్ష్యా లను సేకరించారు. ప్రస్తుత ఐఓ గంగారాజు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాల య్య సమర్థవంతంగా వాదనలు వినిపించగా సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి ఆర్.ఎం.సుభావాలి నిందితులకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు చెరో లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.2 లక్షల జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ నాగరాజు, భరోసా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేతా తదితరులు సహకరించినట్లు ఎస్పీ వివరించారు ఈ కేసులో నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్యను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.











# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- మెదక్ లో ఘనంగా ఇఫ్తార్ విందు





**మెదక్ ప్రతినిధి, మార్చి 18(సిరి న్యూస్)** పవిత్రమైన రంజాన్ మాసం సోదరభావం, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీక అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుపేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం బుధవారం మెదక్ పట్టణంలోని క్రిస్టల్ గార్డెన్స్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సహకారం పెంపొందించే పవిత్రమైన కాలమని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనసును పవిత్రం చేసుకోవడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ముస్లిం సోదరుల అభ్యున్నతికి విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.రంజాన్ పండుగ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని మతాలు, వర్గాలు కలిసి జీవించే సంస్కృతికి నిలయమని తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. ఉపవాసం ద్వారా ఆత్మశుద్ధి సాధించడం, పేదలకు దానం చేయడం వంటి గొప్ప విలువలను రంజాన్ మాసం గుర్తు చేస్తుందని అన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు తోడుపునూరి చంద్రపాల్,గూడూరి కృష్ణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాదర్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్లు తోడుపునూరి శివ రామకృష్ణ, గంట సంపత్, శశాంక్, మన్సుర్,హరిత, నర్సింలు జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, బొజ్జ పవన్,మ్యాడం బాలకృష్ణ, గూడూరి ఆంజనేయులు సలీం,హాఫిజ్ మొల్సబ్,సమీ మంగ మోహన్ గౌడ్,ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి,హంజద్,ముత్యంగౌడ్ ఉమర్,హమీద్ మహేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ , శంకర్ గౌడ్,నిఖిల్,ఖాలేక్, తాహెర్, రియాజ్, కొండా శ్రీను గుప్తా, బాలరాజ్, దిలీప్ ఏఎస్పి మహేందర్ డిఎస్పి ప్రసన్న కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.








# కొల్లూర్ డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో ఘనంగా ఇఫ్తార్ విందు

- **కొల్లూరి భారత్ ఆధ్వర్యంలో సామరస్యానికి నిదర్శనం – ప్రజలకు అండగా ఉంటామని హామీ**

**రామచంద్రపురం, మార్చి 18 (సిరి న్యూస్):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కొల్లూరి భారత్ ఆధ్వర్యంలో కొల్లూర్ డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఆయన నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్న శ్రీశైలం యాదవ్, పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ హాజరై కొల్లూరి భారత్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. స్థానిక ప్రజలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందును ఆత్మీయ వాతావరణంలో స్వీకరించారు.

### ప్రజల సంక్షేమంపై దృష్టి: కొల్లూరి భారత్

ఈ సందర్భంగా కొల్లూరి భారత్ మాట్లాడుతూ, హైదరాబాద్ నుంచి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. గత పాలనలో ఏర్పడిన సమస్యలను గుర్తుచేస్తూ, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి పని చేస్తోందన్నారు. ముఖ్యంగా నీటి సమస్యలను పరిష్కరించేందుకు ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ఇళ్లను రాజకీయంగా వినియోగించడం సరికాదని వ్యాఖ్యానించారు.

### భారత్ సేవలకు ప్రశంసలు

కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు కొల్లూరి భారత్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పేదలకు ఇళ్లను అందించడం, వారి సమస్యలపై స్పందించడం వంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రజల మద్దతుతో ఇలాంటి సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

### ప్రజలకు అండగా భారత్ – శ్రీశైలం యాదవ్

చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, కొల్లూరి భారత్ ప్రజలకు అండగా నిలుస్తూ మంచి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు. తాను కూడా కొల్లూరుకు చెందినవాడినని పేర్కొంటూ, ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు కలిసి పని చేస్తామని తెలిపారు. వచ్చే రంజాన్ నాటికి మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ్ గౌడ్, మల్లేశం గౌడ్, తూర్పు శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం కొల్లూరి భారత్ నాయకత్వంలో సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచి స్థానిక ప్రజల్లో ఆనందాన్ని నింపింది.

# మెదక్-చెల్దుర్తి రెండు వరుసల రహదారిగా విస్తరించాలి

- ఘనపూర్ ఆనకట్టకు 0.3 టీఎంసీలను విడుదల చేయాలి
- రైతుల పంటలు కాపాడాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ మార్చి 18 (సిరి న్యూస్)** అసెంబ్లీలో సమావేశాలలో భాగంగా బుధవారం అసెంబ్లీలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి రైతుల సమస్యలను రహదారుల ఏర్పాటు పునర్నిర్మాణం వంటి సమస్యలపై ప్రస్తావించారు. ఘనపూర్ ఆయకట్టు పరిధిలో లక్షల ఎకరాలలో వరి పంట వేశారు ప్రస్తుతం ఈ పంటలు చివరి దశలో ఉందని ఈ సమయంలో నీరు అవసరం ఉంటుంది నీటి కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సింగూరు ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ ఆనకట్టకు సుమారు 0.3 టీఎంసీ నీటిని విడుదల చేస్తే, దాదాపు లక్ష ఎకరాల్లో ఉన్న పంటలను కాపాడి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని అన్నారు. వెల్దుర్తి నుండి మెదక్ వరకు పిల్లి కొట్టాల్ రోడ్డు మరమ్మత్తులు విషయం మంత్రి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లామని రోడ్డు నిర్మాణానికి ఎవరు కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని సర్పంచ్ ఎన్నికలలో వెల్దుర్తి మండల ప్రజలు ఎన్నికలను బహిష్కరించాలి అని నిర్ణయం తీసుకోగా ఆ ప్రాంత ప్రజలకు రోడ్డు మరమ్మత్తులు చేస్తామని వాగ్దానం చేశామని ప్రస్తుతం 18 కోట్లు రూపాయలు నిధులు ఉన్నాయని కాంట్రాక్టర్లు బిల్లులు మంజూరు చేయిస్తే పని చేస్తామని అన్నారని ప్రస్తుతం రహదారి బాగాలేక గుంతల కారణంగా ప్రయాణం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోజు ప్రయాణం కష్టసాధ్యంగా మారడంతో పాటు, అత్యవసర సేవలు కూడా ఆలస్యం అవుతున్నాయని వెంటనే రెండు వరసల రోడ్లు వేయాలని అన్నారు. నర్సాపూర్ - మెదక్ జాతీయ రహదారి పై తరచూ రోజుకు రెండు లేక మూడు రోడ్డు ప్రమాదాలు జరుకుతున్నాయని జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించి ప్రమాదాలు తగ్గి, ప్రజలకు సురక్షితమైన ప్రయాణం కలుగుతుందని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి నిర్మాణ పనులను ప్రారంభించి, అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ ప్రభుత్వం తక్షణమే రైతుల పంటలను రక్షించేందుకు అవసరమైన నీటిని విడుదల చేయుటకు కృషి చేస్తామని అన్నారు.


# రామాయంపేటలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత

### ధరలు పెంచేసిన హోటల్ యజమానులు బ్లాకులో 3000 పెటిన దొరకని సిలిండర్లు


**రామాయంపేట, మార్చి 18 (సిరి న్యూస్):** కమర్షియల్ గ్యాస్ కొరత ఏర్పడడంతో రామాయంపేట మండల వ్యాప్తంగా హోటల్ యజమానులు ధరలు పెంచేశారు. గతంతో పోలిస్తే హోటలలో టిఫిన్ ధరలు 5 నుండి 10 రూపాయలు పెంచేశారు. కమర్షియల్ గ్యాస్ సబ్సిడీ నిలిచిపోవడం, గ్యాస్ ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో వ్యాపారులు టిఫిన్ ధరలను పెంచేశారు. గతంలో 1500 కు లభించే సిలిండర్ ఇప్పుడు 3000 చెల్లించిన లభించడం లేదని, బ్లాక్ మార్కెట్ లో సిలిండర్ ధరలు పెరిగిపోవడంతో వ్యాపారంపై ప్రభావం పడుతుందని, దీంతో ధరలు పెంచినట్లు హోటల్ యజమానులు తెలిపారు. టిఫిన్, మీల్స్ ధరలు పెరిగిపోవడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### వంట గ్యాస్ సిలిండర్లు వ్యాపారాలకు వాడితే కఠిన చర్యలు తప్పవు... ఎస్సై బాలరాజ్

సబ్సిడీ వంటగ్యాస్ సిలిండర్లు వాణిజ్య వ్యాపారాలకి ఉపయోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రామాయంపేట ఎస్సై బాలరాజు హెచ్చరించారు . రామయంపేట మండల కేంద్రంలో బుధవారం పలు హోటల్లు, టిఫిన్ సెంటర్లలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గ్యాస్ సిలిండర్లు అక్రమ వినియోగం జరగకుండా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఎవరైనా గ్యాస్ అక్రమ రవాణా చేసిన, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వ్యాపారాలకు ఉపయోగించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రామాయంపేట మండల వ్యాప్తంగా ఎలాంటి గ్యాస్ కొరత లేదని, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు నమ్మవద్దని సూచించారు.
















# కొంగొత్త ఆశలతో నవ వసంతంలోకి

- షడ్రుచుల శోభతో పరాభవ నామ ఉగాది పండుగకు స్వాగతం
- నేటి నుండి పరాభవ నామ సంవత్సరానికి శుభారంభం
- ఉగాది సందడి.. కిటకిటలాడిన మార్కెట్లు
- ఉగాది సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు
- పండితుల చేత ఆలయాల్లో పంచాంగ శ్రవణం ఘనంగా
- తీపి చేదు కలిసించే జీవితం కష్టం.. సుఖం తెలిసింది జీవితం
- ఆ జీవితంలో ఆనందోత్సవాలు పూజించేందుకు వస్తుంది ఉగాది పండుగ

**గుమ్మడిదల, సిరి న్యూస్ :** తెలుగువారి తొలి పండుగ ఉగాది మామిడి పూతల వాసనలు కోకిలాల సుమధుర గానాలతో స్వాగతం పలుకుతూ వచ్చేది మన తెలుగు సంవత్సరాది ఉగాది. ఆంగ్ల సంవత్సరానికి ఆకులు రాలితే ఉగాదికి పచ్చదనముతో విరబూసిన పూలతో పకృతి అందంగా ముస్తాబైన పండుగ శోభ తెస్తుంది. ఈరోజు ఏ పని ప్రారంభించిన ఏడాదంతా మంచి ఫలితాలు వస్తాయని తెలుగు నాట నమ్మకం అందుకే ఈవేళ కొత్త బట్టలు వేసుకొని ఇంటిల్లిపాది షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తింటారు. మనము ఈ పరాభవ నామ సంవత్సరానికి విజయకాంక్షతో స్వాగతం పలుకుదాం మరి

## ఉగాదికి పచ్చడి ప్రత్యేకత

షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి. ఇందులో బెల్లం, వేప పువ్వు, మామిడికాయ, చింతపండు, ఉప్పు తదితర వస్తువులతో కొత్త కుండలు దీన్ని తయారు చేస్తారు. పండుగ రోజున చేసే షడ్రుచుల పచ్చడి జీవిత సత్యాన్ని బోధిస్తుంది. తీపి చేదు వగరు ఉప్పు పులుపుతో చేసే పచ్చడి జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను ఒకేలా స్వీకరించాలని సందేశాన్ని అందిస్తుంది ఆరోగ్యపరంగా గాను ఎంతో మేలైనది. ఈ పచ్చడి పొట్టలోని క్రిములను చంపే గుణం వేపకు ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడంలో తోపాటు షుగర్ అదుపులో ఉంచుతుంది. నోటిని శుభ్రపరుస్తుంది. జీర్ణ క్రియను మెరుగుపరచడంతో పాటు లోపట క్రిములు పురుగులను నాశనం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. తీపి అంటే బెల్లంలో అనేక ఖనిజాలు విటమిన్లు, పొటాషియం ఉంటాయి. బెల్లం రక్తహీనతను తగ్గించడం అజీర్తి మలబద్ధకమును నివారిస్తుంది. చింతపండు పులుపులు జీర్ణశక్తిని పెంచే గుణాలుంటాయి. పులుపు నోరూరిస్తుంది. మామిడి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. తిన్న ఆహారం జీర్ణం కావడానికి ఉప్పు ఉపయోగపడుతుంది.

## పంచాంగ శ్రవణం

ఉగాది పండుగ వస్తే చాలు పల్లెల్లో రైతుల్లో మొదలుకొని యువకులు మహిళలు ఇలా ప్రతి ఒక్కరు పండుగ పూట మధ్యాహ్నం పంచాంగ శ్రవణం వినడానికి తయారవుతారు. గ్రామాలలో రచ్చబండ ప్రముఖ దేవాలయాల్లో బ్రాహ్మణ పండితులు పంచాంగ శ్రవణాన్ని వినిపిస్తారు. ఈ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. కొత్త ఏడాది రైతుల పరిస్థితి, పంటల పరిస్థితి, వరుణ దేవుడి పరిస్థితి, ఏ పంట వేస్తే లాభసాటిగా ఉంటుంది. పంచాంగ శ్రవణం ద్వారా ముందుగానే తిథి వార నక్షత్రాలు ఆధారంగా తెలుసుకుంటారు. నిత్యజీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను, లాభనష్టాలను, గౌరవ అగౌరవాలను సమానంగా స్వీకరించాలని చెప్పడమే షడ్రుచుల్లోని అర్థం. ఈ రోజు దేవాలయాల వద్ద కు వెళ్లి పంచాంగ శ్రవణం చేస్తారు. ప్రజలంతా ఈ పంచాంగం ద్వారా తమ భవిష్యత్తులో జరగబోయే మంచి చెడులు తెలుసుకుంటారు. రాబోయే సంవత్సరంలో ఈరోజు ఏం చేయాలి పంటలు ఎప్పుడు వెయ్యాలి? వివాహ ముహూర్తాలు ఎప్పుడు చేయాలో సూర్య చంద్ర గ్రహణాలు ఎప్పుడు ఏర్పడతాయో ప్రజలకు తెలియజేసి మానవ జీవితాన్ని క్రమ పద్ధతిలో చేసేది భారతీయ పంచాంగం అని వేద పండితులు చెబుతున్నారు.

## విశ్వకర్మలకు మూడు రోజుల పండుగ

విశ్వకర్మలు మాత్రం అమావాస్య నుంచే మూడు రోజులపాటు వేడుకలను జరుపుకుంటారు. అమావాస్య రోజున విశ్వకర్మలు ప్రమిదలు వెలిగిస్తారు. మామిడి తోరణాలు మోదుగు పూల ఆకర్షణ, మామిడి రుచులు భక్షాలు, కొత్త కుండలో పచ్చడి ఆకుల డొప్పలో పోసుకొని తాగడం ఆనందాన్నిస్తుంది. విశ్వకర్మలు ఉగాది సమయంలో ఇంటికి సున్నం వేయించడం కొత్త బట్టలు గోధుమలు, కుండ, బెల్లం, చింతపండు, బియ్యం సమకూర్చుకొని ఉగాదికి ఒక రోజు ముందే పండుగను జరుపుకుంటారు. అమావాస్య రోజు ఉదయాన్నే మోదుగు పూలు మోదుగ ఆకులు సీతాఫల కొమ్మలు వేప పూలు కాయలు తీసుకువస్తారు. ఇంటిని అలంకరించడంతో పాటు ఆరాధించే విశ్వకర్మకు గాయత్రీ దేవి వీరబ్రహ్మేంద్రస్వామి కి కలిపి పూజా పీటలు ఏర్పాటు చేస్తారు. సీతాఫల కొమ్మలను వినియోగిస్తారు మోదుగు పువ్వులతో తొట్టెలను వేలాడిస్తారు పనిముట్లన్నిటిని కడిగి అలంకరిస్తారు. పచ్చడి భక్షాలతో నైవేద్యంగా పూజలు చేస్తారు. మూడు రోజులపాటు ప్రమీద ఆరిపోకుండా చూస్తారు. కొత్తగా వచ్చిన గోదుమలు, బియ్యం, శనగపప్పు బెల్లంతో నైవేద్యం వండుతారు. అమావాస్య రోజున తయారు చేసే 41 కంకణాలను ఉగాది రోజున కట్టుకుంటారు.






▪ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

## ఇంటింటి సర్వేలో నిర్లక్ష్యం వహించిన
# బీఎల్‌వోలకు తాకీదులు !

**సంగారెడ్డి, మార్చి 18 (సిరిన్యూస్):** జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్, ఇంటింటి సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం వహించిన బిఎల్ఓలకు తాకిదులు తప్పవని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య స్పష్టం చేశారు . ప్రతి ఇంటికి వెళ్లి నిజమైన ఓటర్లను గుర్తిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ఓ లు, బిఎల్వోలు, సూపర్వైజర్ల ను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పటాన్చెరువు, సంగారెడ్డి, జహీరాబాద్ ప్రాంతాలకు చెందిన ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బిఎల్వోలు, సూపర్వైజర్లతో వీడియో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి బిఎల్ఓ తన పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం కోసం నిర్వహించే ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఓలు కీలక పాత్ర పోషించాలని అన్నారు .బిఎల్ఓ లు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని తెలిపారు . ఎస్ఐఆర్ మ్యాపింగ్ పక్రియలో నిర్లక్ష్యం వహించే బిఎల్వోలకు తాకిదులు తప్పవని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బిఎల్వో తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బిఎల్వోలు లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే బిఎల్వోలను నియమించాలని ఈ ఆర్ ఓ లను ఆదేశించారు. ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం 13 కేటగిరీలలో బిఎల్వోలను నియమించుకోవచ్చని అన్నారు. బిఎల్వోల వివరాలను ఈసీఐ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈఆర్ఓ లు ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీవో రాజేందర్, ఎన్నికల విభాగం సెక్షన్ అధికారి విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాల అమలులో
# బ్యాంకర్లు సహకరించాలి

▪ అడిషనల్ కలెక్టర్ పాండు




**సంగారెడ్డి, మార్చి 18 (సిరిన్యూస్) :** ప్రభుత్వం అమలు చేస్తున్న షెడ్యూల్డ్ కులాల స్వయం ఉపాధి పథకాల కింద జిల్లాకు కేటాయించిన యూనిట్లకు బ్యాంకులు వేగంగా రుణాలు మంజూరు చేసి లబ్ధిదారులకు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న షెడ్యూల్డ్ కులముల కార్యాచరణ ప్రణాళిక 2025-26 కింద సంగారెడ్డి జిల్లాకు మంజూరైన స్వయం ఉపాధి యూనిట్లకు రుణాల మంజూరుపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ పాండు బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) నర్సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, నాబార్డ్ ఏజీఎం క్రిష్ణ తేజ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్‌తో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాల కింద జిల్లాకు కేటాయించిన వివిధ యూనిట్లకు బ్యాంకులు సమయానికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీతో ఈ పథకాలను అమలు చేస్తున్నందున బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని కోరారు. లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటారని, అనంతరం స్క్రీనింగ్ కమ్ సెలక్షన్ కమిటీ ద్వారా అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు బ్యాంకులు త్వరితగతిన కాన్సెంట్ ఇచ్చి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అదేవిధంగా పథకాల అమలులో ఎటువంటి ఆలస్యం లేకుండా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. జిల్లాలో షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధికి ఈ పథకాలు ఎంతో దోహదపడతాయని, అందరూ సమన్వయంతో పనిచేసి పథకాలను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, రుణ సదుపాయాలతో లబ్ధిదారులు స్వయం ఉపాధి ఏర్పరుచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా బ్యాంకులు సహకరించాలని కోరారు.

# అక్రమంగా గోవులు తరలింపు



- మూడు లారీలలో 100కు పైగా గోవులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గో సంరక్షక వాదులు

**నర్సాపూర్ మార్చ్ 17 (సిరి న్యూస్)** గో రక్షణ చట్టం వచ్చిన ఏదో ఒక చోట ఆవులను అక్రమంగా తరలిస్తూ ఉంటున్నారు బుధవారం నర్సాపూర్ పట్టణంలో అక్రమంగా ఆవులను, దూడలను తరలిస్తున్న మూడు వాహనాలను పట్టుకొని పోలీసులకు అప్పగించారు ఉదయం తూప్రాన్ వైపు నుంచి సంగారెడ్డి వైపు మూడు లారీలలో అక్రమంగా గోవులను తరలిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న గో సంరక్షణ వాదులు స్థానిక హిందు వాహిని, బిజెపి, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ తదితర హిందూ నాయకులు చౌరస్తా సమీపంలో వాహనాలను అడ్డుకొని తనిఖీ చేయగా ఆవులు,దూడలు ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటన స్థలానికి చేరుకొని వాహనాలను నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోకి తరలించి అక్కడ విచారణ చేపట్టారు.అనంతరం బీరంగూడ గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు మూడు లారీలలో సుమారు వందకు పైగా ఆవులు దూడలు ఉన్నట్లు హిందూ సంఘ నాయకులు తెలిపారు. వాహనాలలో ఒకదానిపై ఒకటి కిక్కిరిసి ఆవులను దూడలను వేయడంతో వాటికి ఊపిరాడక అందులో కొన్ని అప్పటికే చనిపోయి ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న గో సంరక్ష వాదులు హిందూ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకొని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శేరిపల్లి సమస్యల పరిష్కారానికి చర్యలు



**నార్సింగి, మార్చి 18 (సిరి న్యూస్) :** మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పసులోటి మోతిలాల్, మన్నె కుల సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు రాయిని భాను ప్రసాద్ బుధవారం మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ను మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తుగా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, గ్రామం లోని పలు కాలనీలలో డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేక రోజు వారీ చెత్త సేకరణ జరగక, మూడు రోజులకు ఒకసారి మాత్రమే సేకరణ జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ద్వారా అందించే తాగునీటి సరఫరా నెలలో నాలుగైదు సార్లు అంతరాయం కలుగుతోందని, సమస్యకు పరిష్కారంగా నార్సింగి జాతీయ రహదారి వెంట ఉన్న భగీరథ పైప్‌లైన్ నుండి శేరిపల్లి కి కొత్త పైప్‌లైన్ వేయించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మండల రెవెన్యూ శాఖ పనుల కోసం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు.

## అంతర్గత రహదారుల అభివృద్ధికి
# ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం



**నార్సింగి, మార్చి 18 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని శంకాపూర్ గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ పథకం కింద రూ.5 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం సర్పంచ్ పార్స సంతోష్ ఆధ్వర్యంలో భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామ ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు సమీకరించి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంతరర్గత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, రోడ్ల నిర్మాణంతో గ్రామ అభివృద్ధికి బలమైన పునాది పడుతుందని అన్నారు. గ్రామంలోని సమస్యలను గుర్తించేందుకు తాను, పాలకవర్గ సభ్యులు వార్డుల వారీగా పర్యటిస్తూ అత్యవసర పనులను ప్రాధాన్యతగా చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల మనోభావాలను కించపర్చవద్దు



**పెద్దశంకరంపేట,మార్చి,18, (సిరి న్యూస్):** బ్రాహ్మణుల మనోభావాలను కించపర్చేవిధంగా వ్యవహరించవద్దని మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాయలగారి కృష్ణశర్మ అన్నారు. బుధవారం స్థానిక శివాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ బ్రాహ్మణులపై చేసిన వాఖ్యలు అర్ధరహితమన్నారు. ఈ వాఖ్యలను బ్రాహ్మణ సంఘం ఖండిస్తుందన్నారు. ఎమ్మెల్యే సామెల్ బ్రాహ్మణులకు క్షమాపణ చెప్పాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అర్చకసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడి చంద్రశేఖరశర్మ. సభ్యులు నాగరాజశర్మ. రాజేశ్వరరావు. సంతోష్ శర్మ. రంగన్న, సీతారాం, సంగమేశ్వరశర్మ, రాము, గిరిధరశర్మ, ప్రభాకర్ రావు తదితరులున్నారు.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ



- జిల్లా డిఇఓ విజయ

**పాపన్నపేట, మార్చ్ 18 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన పాపన్నపేట పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పరీక్ష రికార్డులను రిజిస్టర్ లను పరిశీలించారు , పదో తరగతి పరీక్షలను ఎంతమంది విద్యార్థులు రాస్తున్నారు, వచ్చిన పరీక్ష పేపర్లు ఎన్ని, ఎన్ని పేపర్లు వాడారు తదితర విషయాలను చీఫ్ సూపర్డెంట్ నజీర్, డిపార్ట్మెంట్ అధికారి పద్మలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఆమె వెల్లడించారు. డిఇఓ వెంట జిల్లా పరీక్షలవిభాగ అధికారి కరుణాకర్, చీఫ్ సూపరింటెండెంట్ నజీరోద్దీన్ , డిపార్ట్మెంటల్ అధికారి పద్మ ఉన్నారు.

# రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి



**టేక్మాల్ మార్చ్ 18: సిరి న్యూస్ :** భూభారతి ద్వారా 2026 ఫిబ్రవరి 28 వరకు రిజిస్ట్రేషన్ అయిన రైతులు కొత్తగా రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చిందం రాంప్రసాద్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రాముల రైతులు దరఖాస్తు చేసుకోవడానికి రైతు భరోసా దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్, బ్యాంకు పుస్తకము, ఆధార్ కార్డు జిరాక్స్ జతచేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలన్నారు. అదేవిధంగా ఎవరైనా రైతులు వారి యొక్క బ్యాంకు ఖాతాను మార్పు చేయదలచుకున్నవారు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. గతంలో రైతు భరోసా పొందిన రైతు సోదరులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనితెలిపారు.

# పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు



**మెదక్ మార్చి,18(సిరిన్యూస్)** తెలుగు ప్రజలందరికీ సంవత్సరాది పర్వదినమైన పరాభవ నామ ఉగాది సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఉగాది పండుగ మనకు కొత్త ఆరంభానికి ప్రతీక. ఈ శుభ సందర్భంగా ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని కోరుకుంటున్నాను. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరి ఆశయాలు నెరవేరాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత

## శంకరంపేట్ (ఆర్) పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు



- ప్రతి ఫిర్యాదు ను ఆన్లైన్లో నమోదు చేయాలి

**రామాయంపేట, (చిన్న శంకరం పేట)మార్చి 18 (సిరి న్యూస్)** మంగళ వారం శంకరంపేట్ (ఆర్) పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, వివిధ కేసుల్లో ఉన్న వాహనాల వివరాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని, స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిధిలో ఉన్న కేడీలు, అనుమానితులు, రౌడీషీటర్లపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తింపు పరికరాల ద్వారా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను హాట్‌స్పాట్లుగా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని, ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. స్టేషన్ రికార్డులు ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్వహించాలని, పెండింగ్ కేసులపై నిరంతర సమీక్ష చేసి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజూ వాహనాల తనిఖీలు నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలను వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది కేటాయించిన ప్రతి పాయింట్‌ను కచ్చితంగా తనిఖీ చేయాలని, డయల్-100 కాల్స్‌కు తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన డిజిటల్ వ్యవస్థలను సమర్థవంతంగా ఉపయోగించి నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడిన జిల్లా ఎస్పీ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, అప్పగించిన పనులను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధి పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. ఈ తనిఖీల్లో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ నారాయణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిరాజుల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ముదిరాజుల పట్ల చిన్న చూపా!




**సిద్దిపేట మార్చి 18(సిరి న్యూస్)** ముదిరాజుల పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని కామారెడ్డిలో ఇచ్చిన హామీ బీసీ డిక్లరేషన్ చేయకుండా ముదిరాజులను బిసి ఏలో చేర్చకుండా కాలయాపన చేస్తూ ముదిరాజుల మనోభావాలను దెబ్బతీస్తున్నాడని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. బుధవారం రోజు సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముదిరాజ్ నాయకులు మేడికాయల వెంకటేశం పడిగే ప్రశాంత్ పుల్లూరు సుధాకర్ పాతర్ల వెంకటేశ్వర్లు సుతారి రాజు శిలాపురం రాజులతో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కలిసి మాట్లాడుతూ తరాలు మారుతున్న ముదిరాజుల తల రాతలు మారడం లేదని ముదిరాజుల ప్రధాన డిమాండ్ బిసి "ఏ" అది నేను నెరవేరుస్తాను అని నమ్మబలికిన తెలంగాణ ముఖ్యమంత్రి అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పదవి చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ముదిరాజులను బిసి ఏలోకి మార్చడం లేదని అదేవిధంగా ముదిరాజుల కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్కు నయా పైసా కూడా కేటాయించలేదని ముదిరాజులకు మత్స్యకారులకు ఇవ్వాల్సిన సబ్సిడీ లోన్లు పరికరాలు వాహనాలు అందించకుండా కాలయాపన చేస్తూ ముదిరాజ్ లకు అన్యాయం చేస్తున్నాడని మండిపడ్డారు సిద్దిపేటకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ముదిరాజ్ జాతి బిడ్డలుగా వేలాది ముదిరాజులతో అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ పుల్లూరు సుధాకర్ మేడికాయల వెంకటేశం పాతర్ల వెంకటేశ్వర్లు సుతారి రాజు పడిగే ప్రశాంత్ సిలాపురం రాజు తదితరులు ఉన్నారు

# విత్తన బంతులపై అవగాహన కార్యక్రమం




**సంగారెడ్డి, మార్చి 18 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని తార ప్రభుత్వ కళాశాలలో ఇకో క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు విత్తన బంతుల (సీడ్ బాల్) తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విత్తన బంతులు తయారు చేసే విధానం గురించి వివరంగా తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో విత్తన బంతుల పాత్ర ఎంతో కీలకమని, వీటి ద్వారా మొక్కల పెంపకాన్ని సులభంగా ప్రోత్సహించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రవీణ విద్యార్థులను ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఇకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ బి.సోఫియా రాణి ఆధ్వర్యంలో నిర్వహించగా, క్లబ్ సభ్యులు, 62 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి



**మెదక్ ప్రతినిధి, మార్చి18(సిరి న్యూస్)** ఈ ఏడాది ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర శ్రీ శ్రీ పరాభ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల కలయికతో ఉగాది పండుగ రోజు తయారు చేసుకునే ఉగాది పచ్చడి ఒక గొప్ప సందేశం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పండుగను సంప్రదాయబద్ధంగా ఇంటిల్లిపాది బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకోవాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని అభిలషించారు.అలాగే అదనపు కలెక్టర్ నగేష్ కూడా జిల్లా ప్రజలకు నూతన తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# ఎదురుగా వస్తున్న ఆటోను కా రు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి



**కౌల్చారం మార్చి 18 (సిరి న్యూస్)** కౌల్చారం మండలం పరిధిలోని పోతంశెట్టిపల్లి శివారు హనుమాన్ మండల్ వద్ద పోతంశెట్టిపల్లి వైపు వస్తున్న ఆటో ను మెదక్ వైపు వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇరువురు పోచం శెట్టిపల్లి చౌరస్తా కు చెందిన ఆటో డ్రైవర్ యూసుఫ్ 56 పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన బట్ట కిష్టయ్య 55 సంఘటన స్థలంలోని యూసుఫ్ మృతి చెందడంతో తీవ్రంగా గాయపడ్డ బట్ట కృష్ణయ్య మార్గమధ్యంలో మృతి చెందినట్లు స్థలానికి మెదక్ రూరల్ సీఐ జార్జ్ చేరుకున్నారు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు

# మత సమరస్యానికి ప్రతీక ఇఫ్తార్



**సంగారెడ్డి మార్చి,18(సిరిన్యూస్)** పవిత్ర రంజాన్ మాసంలో విందు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషన్నిచ్చిందని సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాలనీ సభ్యులు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఇఫ్తార్ విందులో కాలనీ సభ్యులు ఇంతియాజ్, దస్తగిరి, ముస్తఫా, ఖయ్యూం, జానీ, అజ్గర్, షరీఫ్ తదితరులు పాల్గొని ఏర్పాట్లలో చురుకుగా వ్యవహరించారు. యువకులు మరియు పెద్దలు కలిసి సామూహికంగా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. రమజాన్ పవిత్రతను ప్రతిబింబిస్తూ అందరూ కలిసి ప్రార్థనలు చేసి, సౌహార్ద వాతావరణంలో ఉపవాస విరమణ (ఇఫ్తార్) చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మత భేదాలు లేకుండా అందరూ ఒకే వేదికపై కలుసుకుని పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తంగా,12వ వార్డులో నిర్వహించిన ఈ ఇఫ్తార్ విందు సామరస్యానికి నిదర్శనంగా నిలిచిందన్నారు.



# నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ప్రమాదాలు




- జాగ్రత్తగా వాహనాలు నడపాలి
- ఒక్కరి నిర్లక్ష్యం కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది
- ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో మృతి
- నిర్లక్ష్యం, అతివేగం, మద్యం డ్రైవింగ్ ప్రమాదాలకు ప్రధాన కారణాలు
- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు వెల్లడి

**రామాయంపేట, మార్చి 18 (సిరి న్యూస్)** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పోలీస్ శాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "Arrive Alive" కార్యక్రమంలో భాగంగా శంకరంపేట్-ఆర్ మండలంలోని ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్న శాతం ఎక్కువగా ఉందని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు అధికంగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. "ప్రమాదం ముందస్తుగా చెప్పి రాదు" అనే విషయాన్ని గుర్తుంచుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. జిల్లాలో గత సంవత్సరం చేపట్టిన వాహన తనిఖీల ద్వారా సుమారు 69 రోడ్డు ప్రమాద మరణాలను నివారించగలిగామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేయడం వల్ల ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరి ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలను ఉదాహరణలుగా వివరించి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సీఐ లు వెంకట రాజా గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఎస్సై నారాయణ గౌడ్, ఎంఎస్ఎన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

# అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**రామాయంపేట, మార్చి 18 (సిరి న్యూస్)** రామాయంపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో బుధవారం అగ్నిమాపక శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో ప్రతిరోజు ఒక పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదాలు, వరదలు, భూకంపాలు సంభవించినప్పుడు తమను తాము రక్షించుకోవడం, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. పాఠశాలలు, హాస్టల్స్, షాపింగ్ మాల్స్, వంట గదిలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు.మీని ఇండోర్ స్టేడియం కేటాయించాలి.. రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం ప్రభుత్వ పాఠశాల కు మినీ ఇండోర్ స్టేడియం కేటాయించాలని మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ శోభారాణి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డిని కలిసిన ఆమె క్రీడాకారుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. సందర్భంగా ధర్మారం ప్రభుత్వ పాఠశాలకు చెందిన కబడ్డీ క్రీడాకారులు రాఘవి, పవిత్ర లను శివసేనారెడ్డి సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో 284 మంది విద్యార్థులు చదువుతున్నారని, వారికి సౌకర్యాలు లేక క్రీడలకు దూరమవుతున్నందున ప్రభుత్వం స్పందించి క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా మినీ ఇండోర్ స్టేడియం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు పంతులు, పిఈటి కిరణ్, సివిల్ ఇంజనీర్ దొమ్మాట రవీందర్, ఉప సర్పంచ్ లలితా రమేష్, వార్డు సభ్యులు కట్ట మల్లేశం, సీనియర్ నాయకులు చాకలి చిన్న నారాయణ, ఉడుత రాజేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెట్టేరి నాగరాజు పాల్గొన్నారు.




# పకడ్బందీగా ఓటరు జాబితా

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ ప్రతినిధి,మార్చి18(సిరి న్యూస్)** పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు తహసిల్దారులు అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి, మార్చి18(సిరి న్యూస్)** తెలుగు సంవత్సరాది ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సరం పర్వదినం పురస్కరించుకొని మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఉగాది అనేది తెలుగు ప్రజల ఆత్మీయత, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ అని పేర్కొన్నారు.ఈ పర్వదినం ప్రతి ఇంటికి కొత్త ఆశలు,ఆనందాలు తీసుకువస్తుందని అన్నారు. ఉగాది పచ్చడి లాగా జీవితంలో తీపి, చేదు, పులుపు, ఉప్పు అన్నీ సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని తెలిపారు.కొత్త సంవత్సరమైన శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నిండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.మెదక్ జిల్లా ప్రజలంతా ఉగాది పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని,ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు, అభివృద్ధి, శ్రేయస్సు తీసుకురావాలని కోరారు.

### ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఘనంగా

# కార్నివాల్ సెలబ్రేషన్-2026




**సంగారెడ్డి, మార్చి 18 (సిరిన్యూస్):** సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో 'కార్నివాల్ సెలబ్రేషన్-2026' కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పి. జానకి దేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, నాటికలు వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ప్రిన్సిపల్ జానకి దేవి తెలిపారు. కార్నివాల్ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన వివిధ వినోద కార్యక్రమాలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు కళాశాల యాజమాన్యం తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగం హెచ్ఓడి వి. ఇందిరా ప్రియదర్శిని, జనరల్ సెక్షన్ హెచ్ఓడి డాక్టర్ ఎస్.ఎన్. పద్మావతి, ఈసీఈ ఇంచార్జ్ హెచ్ఓడి ఏ. విద్యాసాగర్, లైబ్రేరియన్ వెంకట్ రెడ్డి, బి. శ్రీనివాస్ గౌడ్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి




- మున్సిపాల్టీల పరిధిలో అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, మార్చి 18, (సిరి న్యూస్):** అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీలో పారిశుధ్యం, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని.. ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన 75 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులను ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. బుధవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఇంద్రేశం, ఇస్నాపూర్, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్లు, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్, జలమండలి, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. అమీన్పూర్ సర్కిల్ పరిధిలో గల బీరంగూడ, అమీన్పూర్, రామచంద్రపురం, భారతి నగర్, బొల్లారం వార్డుల పరిధిలో గల ప్రతి కాలనీకి పారిశుధ్య సిబ్బందిని కేటాయించి..ప్రతిరోజు పర్యవేక్షించాలని కోరారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సైతం తెలుసుకోవాలని సూచించారు. నూతన కాలనీలకు సరి పడ సిబ్బంది లేకపోతే నూతన సిబ్బందిని నియమించాలని సూచించారు. అతి త్వరలో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పారిశుద్ధ్య వాహనాలను సైతం కేటాయించబోతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలకు ప్రభుత్వం ప్రత్యేకంగా 15 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని.. అతి త్వరలో ఇందుకు సంబంధించిన అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని అమీన్పూర్ సర్కిల్ పరిధిలో మంచినీటి కొరత లేకుండా చూడాలని జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు అజయ్ రెడ్డి, తిరుపతి, వెంకట కిషన్, వెంకటరామయ్య, దశరథ్, డి ఈ వెంకటరమణ, జలమండలి డీజీఎం శివ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# కోర్పోల్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**చౌటకూర్, మార్చి 18, (సిరి న్యూస్):** బుధవారం నాడు చౌటకూర్ మండల పరిధి లోని కోర్పోల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై ఉత్సాహంగా విద్యా బోధన చేశారు. జిల్లా కలెక్టర్ గా డీఈవోగా ఎంఈఓ గా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా వివిధ పాత్రలు విద్యార్థులు పోషించారు. బెస్ట్ స్టూడెంట్స్ కి స్కూల్ తరపున బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండ రామకృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు సునీత,ఝాన్సీ, కౌసల్యా దేవి, రమాదేవి, మమత పాల్గొన్నారు.

# 'ఏ పార్క్' సమస్యలపై స్పందించిన సింధు ఆదర్శ్ రెడ్డి

- భారతి నగర్ ఎంఐజీ కాలనీలో పార్క్ పరిశీలన
- శుభ్రత, లైటింగ్, ఆటవస్తువుల మరమ్మతులపై అధికారులతో చర్చ



**రామచంద్రపురం, మార్చి 18 (సిరి న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని భారతి నగర్ డివిజన్ ఎంఐజీ కాలనీలో ఉన్న 'ఏ పార్క్'ను మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గురువారం సందర్శించి, పార్క్లో నెలకొన్న సమస్యలను సమగ్రంగా పరిశీలించారు. స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆమె సంబంధిత అధికారులతో చర్చించారు. పార్క్లో శుభ్రత లోపాలు, నిర్వహణలో నిర్లక్ష్యం, సరిగా పనిచేయని లైటింగ్ వ్యవస్థ, దెబ్బతిన్న పిల్లల ఆటవస్తువులు వంటి సమస్యలను గుర్తించిన ఆమె, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం స్థానిక సంస్థల ప్రాధాన్య బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడిన సింధు ఆదర్శ్ రెడ్డి, ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరిత గతిన పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. స్థానికుల సహకారంతో పార్క్ను మరింత అభివృద్ధి చేసి అందరికీ ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా సర్కిల్ అధ్యక్షురాలు రాణి యాదవ్, యూబీడీ సూపర్వైజర్ రాము, అలాగే కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బచ్చుగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం




**పటాన్ చెరు, మార్చి 18, (సిరి న్యూస్):** బుధవారం నాడు పటాన్ చెరు మండల పరిధి లోని బచ్చుగూడ మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై ఉత్సాహంగా విద్యా బోధన చేశారు. విద్యార్థులు జిల్లా కలెక్టర్ గా శ్రీజ , డీఈవోగా బీరప్ప, ఎంఈఓ గా ఆనంద్,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా అన్వేష్, హెడ్మాస్టర్ గా ప్రసన్న వివిధ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలు జ్యోతి, ఇతర ఉపాధ్యాయులు వసుంధర, షర్మిల పాల్గొన్నారు. మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ పాఠశాల కార్యక్రమానికి హాజరై విద్యార్థుల బోధనా తీరు ను స్వయంగా పరిశీలించారు.

# నార్సింగి కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా మైలారం రవి ఏకగ్రీవ ఎన్నిక



**నార్సింగి, మార్చి 18 (సిరి న్యూస్) :** నార్సింగి కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా మైలారం రవి (అటో జానీ) బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సంఘం నాయకులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కాకుండా సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, సభ్యులందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని అన్నారు. అలాగే సర్పంచ్ ఎన్నికల్లో తనను వార్డు సభ్యునిగా ఎన్నుకున్నందుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మైలారం రవీందర్ కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు నార్సింగి గ్రామ ఉపసర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాచి స్వామి, కందరి నవీన్, ఆకుల నరేష్, 13వ వార్డు ప్రజలు రత్నయ్య, బాబు మేస్త్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో రుద్ర హోమం



**గుమ్మడిదల మార్చి (17 సిరి న్యూస్):** భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని బుధవారం రుద్ర హోమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం ముందు ఏర్పాటు చేసిన హోమగుండంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రుద్రహోమంలో ఆహుతులు సమర్పించారు. ఈ సందర్భంగా పండితులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా శివారాధనకు అత్యంత ప్రాధాన్యమున్న రుద్ర హోమం ద్వారా లోకక్షేమం, శాంతి, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి శశిధర్ గుప్తా, ఆలయ సిబ్బంది సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.